నీట్‌ను రద్దు చేయాలి

నల్లగొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్వీ నేతలు

● బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దహనం

నల్లగొండ, జూన్ 20 : కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నీట్ పేపర్ లీక్ జరిగినందున ఆ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొమ్మరబోయిన నాగార్జున, కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు అనేక లక్షల రూపాయలు పెట్టి, కోచింగ్‌లు తీసుకొని మెడికల్ కళాశాలల అర్హత పరీక్ష రాశారన్నారు. కేంద్ర ప్రభుత్వ అలసత్వం వల్ల పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. వెంటనే పరీక్ష తిరిగి నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నోముల క్రాంతి యాదవ్, మిరియాల సైదులు, నరేశ్, వెంకట్, రాంబాబు, లింగస్వామి, వెంకన్న, ఆంజనేయులు, యాదగిరి, సైదులు, రమేశ్, శ్రీను, మధు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో

మిర్యాలగూడటౌన్ : ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద గురువారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆరీఫ్ మాట్లాడుతూ బిహార్‌కు చెందిన అమిత్ ఆనంద్ రూ. 30 లక్షలు తీసుకొని నీట్ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేశానని అంగీకరించిన నేపథ్యంలో నీట్ రద్దు చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్, చందాల ప్రశాంత్‌కుమార్, రోమన్, ఎండీ సలీం, కొప్పుల సైదులు, గౌస్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ : నీట్ ప్రశ్న పత్రం లీక్ కావడంపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ మాట్లాడుతూ నీట్ నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పేపర్ లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మహేశ్‌నాయుడు, శ్రీకాంత్, మహేశ్‌గౌడ్, శోభన్‌బాబు, సుభాని, గణేశ్‌రెడ్డి, హుస్సేన్, ఫెరోజ్, అయాజ్, ఇర్ఫాన్, నాగరాజు, ఓంకార్, తేజ, శ్రవణ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూన్ 20 : దేవరకొండ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. దేవరకొండ పట్టణ శివారులోని గురువారం మిషన్ భగీరథ ట్యాంకులతో పాటు నీటిని శుద్ధి చేసే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. నీటి సరఫరా జరిగే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్ లీకేజీ లాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ మున్సిపల్ వైర్మన్ ఆలం పల్లి నర్సింహా, ఏఈ విజయ్‌ప్రకాష్, కిన్నెర హరికృష్ణ, సుభాశ్‌నాయక్, అధికారులు పాల్గొన్నారు.

త్రిపురారంలో మిషన్ భగీరథ నీళ్లను వాటర్ ట్యాంక్ నుంచి సేకరించిన అధికారులు

మిషన్ భగీరథ నీరు పరిశీలన

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు పచ్చరంగులో వస్తున్నాయని గ్రామస్తులు నాలుగు రోజుల క్రితం నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ ఈకి ఫిర్యాదు చేశారు. దాంతో ల్యాబ్ అధికారులు వీరారెడ్డి, ఎస్‌కే.యాసిన్ గురువారం పెద్దదేవులపల్లి గ్రామానికి చేరుకొని నీళ్లు ఎలా ఉన్నాయో పరీక్ష నిర్వహించారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ల నుంచి, వివిధ బజార్లలో ఉన్న మూడు ఇండ్లలోశాంపిల్స్ తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం వచ్చిన నీళ్ల కంటే గురువారం వచ్చిన నీళ్లు 70శాతం మంచిగానే ఉన్నాయని ప్రజలు తెలిపారు. కొద్ది రోజులుగా నీరు పసుపురంగులో వస్తున్నందున తాగలేదని, ఈ సమస్య పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించి మంచినీరు అందించాలని ప్రజలు కోరారు. అధికారులు నీటిని పరీక్షించి త్వరలో మంచి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇంటింటి సర్వేతో మెరుగైన సేవలు

కట్టంగూర్ : మిషన్ భగీరథ నీటి సరఫరాపై నిర్వహించే ఇంటింటి సర్వే ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు అన్నారు. గురువారం కట్టంగూర్‌లోని 4వ వార్డులోసర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు 25 నుంచి 30 ఇళ్ల వరకు సర్వే చేసి ఇంటి యజమాని ఫొటోతో సహా వివరాలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

దామరచర్లలో యువతి ఆత్మహత్య

దామరచర్ల, జూన్ 20: మండల కేంద్రంలో గురువారం యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన సురేశ్ మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంటులో ఉద్యోగిగా పనిచేస్తూ గ్రామంలోని సాయిదుర్గనగర్ కాలనీలో నివాసముంటున్నాడు. అతడితో పాటుగా పాల్వంచకు చెందిన ప్రియాంక(33)యువతి కూడా సహజీవనం కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గురువారం ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దాంతో మనస్తాపానికి గురైన ప్రియాంక ఇంట్లో ఫ్యాన్‌కు తన చున్నితో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. గమనించిన సురేశ్ చున్నీని కత్తిరించి వెంటనే 108కు సమాచారం అందించాడు. అప్పటికే ప్రియాంక మృతి చెందడంతో 108 సిబ్బంది వెళ్లిపోయారు. వాడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించారు. ఇదిలా ఉండగా భర్తగా చెప్పుకుంటున్న సురేశ్ వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్నాడు. ప్రియాంకకు సంబంధించిన బంధువులు ఎవ్వరూ కూడా రాకపోవడం, పోలీసులకు ఫిర్యాదు ఇవ్వక పోవడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు.

దేవరకొండ రూరల్ : తూర్పుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థికి మాత్ర వేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మిర్యాలగూడ : విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

గంధవారిగూడెంలో చిన్నారికి మాత్రలు వేస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, పక్కన మున్సిపల్ వైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

మునుగోడు,జూన్ 20 : చిన్నారుల్లో నులి పురుగుల నివారణకు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మునుగోడు ప్రాథమిక పాఠశాలలోఎంపీపీ కర్నాటి స్వామి హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుంకరి భిక్షం గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● దేవరకొండరూరల్ : మండలంలోని తూర్పుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే బాలూనాయక్ నులిపురుగు నివారణ మందు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నులి పురుగులు పొట్టలో ఉన్నప్పుడు కడుపు నొప్పి, వాంతులు అవుతాయని, ఆకలి కాకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, 19 ఏండ్ల పిల్లలు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలన్నారు. . అనంతరం పాఠశాల బృందం, వైద్య బృందం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాన్‌యాదవ్, జడ్పీటీసీ మారుపాక అరుణాసురేశ్‌గౌడ్, డిప్యూటి డీఎంహెచ్ఓ.కృష్ణకుమారి, కొర్ర రాంసింగ్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ : పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్క విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసరవి, సీహెచ్ఓ వెంకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

● నీలగిరి : నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గురుకుల పాఠశాలలో అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డాక్టర్ కల్యాణచక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ఎస్.పద్మ, ప్రోగ్రాం అధికారి డా.బి.అరుంధతి, జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, పాల్గొన్నారు.

● త్రిపురారం : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. కార్యక్రమంలోపీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్. ప్రధానోపాధ్యాయుడు కర్నాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) :మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పల్లె దవాఖాన డాక్టర్ మంజుల విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

● కట్టంగూర్ : కట్టంగూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ జెల్లి ముత్తి లింగయ్య నులిపురుగుల నివారణ మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది వెళ్లి వీటిని అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్వేత, హెచ్ఎంఅంబటి అంజ య్య, ఎంపీటీసీ హరికృష్ణ పాల్గొన్నారు.

● శాలిగౌరారం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి ప్రతి మూడు బ్యాచ్‌కు మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్‌గా సీడీపీఓ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేవతి, పద్మ, రాధిక, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, సుశీల, డీపీఏ సైదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీకే విత్తనాలను విక్రయించాలి

మాడ్గులపల్లి ప్రత్యేకాధికారి భిక్షపతి

మాడ్గులపల్లి, జూన్ 20: రైతులకు విత్తన దుకాణాదారులు విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని మండల ప్రత్యేకాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నాణ్యత లేని విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ సైదానాయక్ పాల్గొన్నారు.

కొత్త డీలర్లకు నియామక పత్రాలు అందజేత

మునుగోడు, జూన్ 20 : మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్లకు ఇటీవల నియామక పరీక్ష నిర్వహించారు. అర్హత సాధించిన వారికి మండల చెందిన ఏడుగురికి గురువారం చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం చండూరు ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నిత్యావసర సరకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మునుగోడు తాసీల్దార్ నరేందర్ పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

చిట్యాల, జూన్ 20 : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గురువారం ఉరుమడ్లలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని, యోగ మానవాళికి గొప్ప వరమని అన్నాడు. ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

● ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

నీలగిరి, జూన్ 20 : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతోపాటు పిల్లలు సమగ్రాభివృద్ధి సాధించేలా పనిచేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.సక్కుబాయి సూచించారు. గురువారం టీఎన్‌జీఓస్ భవన్‌లో నల్లగొండ ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లకు పూర్వవిద్యపై శిక్షణను జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో పాటు బోధనపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సీడీపీఓ తూముల నిర్మల మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో అంగన్‌వాడీ టీచర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. పూర్వ విద్యను ఏవిధంగా అందించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు.

జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పీడీ సక్కుబాయి సీడీపీఓ తూముల నిర్మల

కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పార్వతి, సునీత, మల్లేశ్వరి, జయమ్మ అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

● మిర్యాలగూడ : పట్టణంలో అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో సీడీపీఓ మమత పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని 35 మంది టీచర్స్‌ను ఒక బ్యాచ్ చొప్పున మొత్తం ఆరు బ్యాచ్‌లను ఏర్పాటు చేసి ప్రతి మూడు బ్యాచ్‌కు మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్‌గా సీడీపీఓ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేవతి, పద్మ, రాధిక, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, సుశీల, డీపీఏ సైదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రించడంలో విద్యాశాఖ విఫలం

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు

మిర్యాలగూడ, జూన్ 20: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దందాను నియంత్రించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్ట్‌ల పేరిట వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ ఉన్నతాధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఫీజు దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, శ్రీనివాస్, చిలకల మురళీయాదవ్, సిద్ధం రాజు, నరేశ్, గంగాధర్, జాని, ఉపేందర్, రమేశ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని ప్రైవేట్‌పాఠశాలల్లో అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్న వాటిని నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్‌రాజు, చలుమల కొండల్, ఉప్పుతల మహేశ్ శాంతియుతంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో తాళ్ల పల్లి సురేశ్, రవీందర్ నాయక్, మహేశ్‌గౌడ్,హరినాయక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి

అధికారులు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి : ఎంపీపీ

త్రిపురారం, జూన్ 20: అధికారులు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లో ఎక్కడా మంచినీటి కొరత రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఐదేండ్ల పాటు సహాయ, సహకారాలు అందించిన మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీలను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భారతిభాస్కర్‌నాయక్, వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, ఇన్‌చార్జి ఎంపీడీ విజయకుమారి, ఎంపీఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏఈలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మోహన్‌గాంధీ, అధికారులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని గ్రామదేవతలకు జలాభిషేకం

వర్షాలు కురువాలని కుమ్మరిగూడెం పూజలు చేస్తున్న గ్రామస్తులు

కట్టంగూర్, జూన్ 20 : మండలంలోని మునుకుంట్ల పంచాయతీ పరిధిలోని కుమ్మరిగూడెంలో మహిళలు గురువా రం గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. మహిళలు నీళ్ల బిందెలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి, రామలయం వద్ద నీటితో అభిషేకాలు, చుట్టు కామడ వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నరిగే పిచ్చమ్మ, లక్ష్మి, మల్లమ్మ, సాలమ్మ, సత్తమ్మ, సరిత, సుమిత్ర, శైలజ, పద్మ, లింగమ్మ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

దామరచర్ల, జూన్ 20: మండలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం పరామర్శించారు. దూద్యాతండాకు చెందిన ధనావత్ లాలూ, తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన కొన కంచి వెంకట్రామమ్మ, దామరచర్లకు చెందిన దామెల లింగమ్మ మరణించారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి మృతదేహాలకు పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతిని తెలిపారు. వారి వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, వీరకోటిరెడ్డి, నాయకులు ఆంగోతు హతీరాం తదితరులున్నారు.

న్యాయ సాయం కోసం వెళ్తే దాడి !

● న్యాయవాదులపై కేసు

నీలగిరి, జూన్ 20: న్యాయం కోసం న్యాయవాది ద్వారా కోర్టుకు వెళ్తే ప్రత్యర్థులతో రాజీ పడి కేసును పక్కదారి పట్టించి అడిగితే సదరు న్యాయవాది దాడి చేయించాడు. దాంతో బాధితుడి ఫిర్యాదు మేరకు నల్లగొండ టూటౌన్ పోలీసులు న్యాయవాదిపై కేసు నమోదు చేశారు. నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు, బాధితుడు చామల నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తనకు వద్ద డబ్బులు తీసుకుని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని 2015 సంవత్సరంలో పట్టణానికి చెందిన ప్రముఖ లాయర్ వద్దకు వెళ్లి కోర్టులో(ఓ.ఎస్ నంబర్ 186/2015) కేసు వేశాడు. మూడేండ్ల పాటు సదరు లాయర్ బాధితుడికి అనుకూలంగా కేసు వాదించగా కోర్టు నుంచి తీర్పు వచ్చింది. ఆ తరువాత న్యాయవాది ఏం చేయాలో చెప్పకుండా బాధితుడిని కలువకుండా ఆరేండ్లుగా తన ఇంటి చుట్టూ తిప్పుకొంటూ కాలయాపన చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 11న సాయంత్రం న్యాయవాది ఇంటికి వెళ్లి తన కేసు గురించి అడుగుగా అతడి అసిస్టెంట్(జూనియర్ న్యాయవాది) దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో దూషిస్తూ కార్యాలయంలో ఉన్న కర్రతో దాడి చేసి గాయ పర్చినట్లు తెలిపారు. మళ్లీ కార్యాలయం వద్దకు వచ్చినా చంపేస్తామని బెదిరించినట్లు వివరించారు. దాంతో గాయాలతో అసుపత్రికి వెళ్లి చికిత్స పొంది ఎం.ఎల్.సీ రిజిస్టర్‌తో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజావాణికి అధికారులందరూ హాజరుకావాలి

చిట్యాల సమావేశంలో పాల్గొన్న అధికారులు

నల్లగొండ సిటీ, జూన్ 20 : కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల ఉద్యోగులు తప్పకుండా హాజరుకావాలని కనగల్ ఎంపీడీఓ రామయ్య సూచించారు. కనగల్ ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల ఉద్యోగులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారి లేదా సిబ్బంది వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ పద్మ,ఎంపీఓ సుమలత, ఏఓ అమరేందర్ గౌడ్, పీహెచ్‌సీ డాక్టర్ వరుంధుని, విద్యుత్ ఏఈ రాజశేఖర్, ఎస్ఈ షఫీ, ఏపీఎం సంకు హరి ఉన్నారు.

● తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ ఎంపీడీఓ రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు వారు అవగాహన కల్పించారు. ప్రజావాణి దరఖాస్తులను అన్‌లైన్ చేసే విధానాన్ని వివరించారు.

● అడవిదేవులపల్లి :ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహణపై మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో డీఎంఓ పి.శ్రీకాంత్, మండల నోడల్ అధికారి పి.కరుణాకర్‌రావు సమావేశం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప